తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి  వికారాబాద్
ఆదివారం
28 ఏప్రిల్ 2024 | పేజీలు : 08
Follow :



# ఉపాది పనులు వేగవంతం చేయండి

- ఎంపిడిఓ నరేందర్ రెడ్డి
- చిన్నతూండ్ల, గడ్డమల్లాయగూడ గ్రామాల్లో పర్యటన

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్27(జనంసాక్షి)**

ఉపాది వనులను వేగవంతం చేయాలని యాచారం మండలాధికారి నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం యాచారం మండల పరిధిలోని చిన్నతూండ్ల, గడ్డమల్లాయగూడ గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈసంధర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ఎంత తీవ్రత బాగా ఉంది ఉదయం వేళల్లో పనులు చేయాలని అన్నారు. కోలతల ప్రకారం పనులు చేయించాలని అన్నారు. పని అడిగిన ప్రతి కూలీలకి పని కల్పించాల్సిన భాధ్యత మనపై ఉందని అన్నారు. చేసే పనులు నాణ్యతగా ఉండాలని అన్నారు. వడ దెబ్బ తగులకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఉదయం వేళల్లో పనులు చేయడం వడ దెబ్బరాకుండా ఉంటుందని అన్నారు. ఈ విషయాన్ని కూలీలకు అవగాహణ కల్పిందాలని అన్నారు. వన నర్సరీ లు ఎండిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల అన్నారు. ఎండాకాలం కావడం వల్ల భూగర్భజలాలు అడుగంటి పోతున్నాయి మొక్కలు ఎండిపోకుండా తగిన ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని అన్నారు. వర్షాకాలం వరకు మొక్కలను కాపాడాలన్నారు. గ్రామ పంచాయతీ రికార్డులను తప్పకుండా రాయాలని అన్నారు. రికార్డుల నమోదులో ఎలాంటి తప్పలన్న సహించేదిలేదని హెచ్చరించారు. గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన కోనసాగుతుందని ఎలాంటి అవినీతీ జరిగిన తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈకార్యక్రమంలో ఎపిఓ లింగయ్య, వంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.





## కుంభకోణాల పార్టీతో
# మాకు పోటీ లేదు

### తెలంగాణను దోచుకున్న పార్టీకు డిపాజిట్లు రావు
### అభివృద్ధిలో మాకు మేమే పోటీ : కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**శంషాబాద్, ఏప్రిల్ 27 (జనంసాక్షి ) :**

మున్సిపాలిటీ పరిధిలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో శనివారం బీజేవైఎం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు యాదేశ్ ఆధ్వర్యంలో శనివారం చేవెళ్ల పార్లమెంట్ యువ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సేవెళ్ల మహేందర్, బిజెపి చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ప్రేమ్ రాజ్, జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, మైలార్దు పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత ఎమ్మెల్యే ఎన్నికలలో 90000 పైచిలుకు ఓట్లు బిజెపి సాధించిందన్నారు. నియోజకవర్గంలో 90000 ఓట్లు సాధించడం మామూలు విషయం కాదన్నారు. దేశంలో మోడీ ➤ మిగతా 2లో..

## మే 13న పార్లమెంట్ ఎన్నికల్లో మహిళలు
# ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

**చేవెళ్ల, ఏప్రిల్ 27 (జనంసాక్షి) :**

చేవెళ్ల మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో ఓటర్ అవగాహన సమావేశ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అవుసుల పుష్పలత మాట్లాడుతూ...వచ్చే నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మహిళలు ప్రతి ఒక్కరు కూడా ఓటు హక్కు వినియోగించుకొని ఓటు వేయడం మన బాధ్యతగా భావించాలని మన మహిళా సంఘం సభ్యులందరు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని... ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. మనం ఓటు వేయడం కాకుండా గ్రామాల్లో ఇతర మహిళలకు ఓటుపై అవగాహన కల్పించి వారిని కూడా ఓటు హక్కును వినియోగించుకునే విధంగా చూడాలని సూచించారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల మండల గ్రామ సంఘాల



అధ్యక్షులు చేవెళ్ల ఎస్ బిఐ బ్యాంక్ మేనేజర్ సంధ్య, ఏపియం శోభారాణి, సీసీలు షబ్బీర్, ప్రభాకర్, సాగర్, నరసింహులు, మానెయ్య, శ్రీనివాస్ యాదయ్య, వైదహి, ఎమ్ ఎస్ సిబ్బంది అకౌంటెంట్ అరుణ, కంప్యూటర్ ఆపరేటర్ సబిత, అటెండర్ బాలరాజ్, మండల సమాఖ్య సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమానికి గొడుగు బిఆర్ఎస్

- రెండుసార్లు ప్రభుత్వానికి అధికారం ఇస్తే అద్భుత ప్రగతిని కానుకగా ఇచ్చాం
- బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సభలో ఎమ్మెల్యే అరికెపూడి

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 27(జనంసాక్షి):**

తెలంగాణ ప్రజల భావోద్వేగం... ఆత్మాభిమానాన్ని అందులో ఒకరి గా... పరిపూర్ణంగా తెలిసిన వ్యక్తిగా తెలంగాణ రాష్ట్ర ప్రజల చిరకాల స్వప్నం ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావంకోసం అన్ని తానై పనిచేసిన నాటి ఉద్యమ నేత... తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ➤ మిగతా 2లో..



# తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమానికి గొడుగు బిఆర్ఎస్

కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు(కెసిఆర్) అని... శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ధీమాను వ్యక్తంచేశారు. ఈ మేరకు శేరిలింగంపల్లి డివిజన్ పరిధి గిడ్డంగిలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఆవరణలో శనివారం పార్టీ 24 ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన వేడుకల కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే అరికెపూడి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే, కార్పొరేటర్ రాగం రాజు యాదవ్ తో పార్టీ జెండాను ఆవిష్కరింపజేశారు. ఇందులో భాగంగా వారు మాట్లాడుతూ 2001వ సంవత్సరం ఏప్రిల్ 27న తెలంగాణ రాష్ట్ర చరిత్రలో చిరస్మరణీయమైన రోజు అని, తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆత్మాభిమానానికి పునాది పడిన రోజన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల సహకారంతో రెండు పర్యాయాలు ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి అద్భుత ఫలితాలను, అమోఘమైన అభివృద్ధిని ముఖ్యమంత్రి హెూదాలో కెసిఆర్ రాష్ట్రానికి కానుకగా ఇచ్చారని, దీనికి కృతజ్ఞతగా రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మొత్తం స్థానాలను భారత రాష్ట్ర సమితి కైవసం చేసుకోవడానికి తోడ్పాటు అందించాలని అరికపూడి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, సీనియర్ నాయకులు కొండల్రెడ్డి, గోపాల్ యాదవ్, వార్డ్ మెంబర్ శ్రీకళ, రాంబాబు, పర్వీన్ బేగం, పిల్లి యాదగిరి, సుధాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రవీందర్, సయ్యద్ నయీమ్, సత్యనారాయణ, మహేష్ చారి, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

**ఉప్పలపాటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో....**

మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ నేతృత్వంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు అరికెపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్, ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజా సంక్షేమమే తమకు ప్రధానమని... ప్రభుత్వంలో ఉన్నా లేకున్నా ప్రస్తుతం రాష్ట్ర అభివృద్ధి, తెలంగాణ ప్రజల సమగ్ర సంక్షేమమే ఏకైక లక్ష్యంగా సిరిసిల్ల ఎమ్మెల్యే, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ నేతృత్వంలో బిఆర్ఎస్ పార్టీ



పనిచేస్తుందని గాంధీ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాజనీతి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చాణక్యనీతి ప్రదర్శనతో రెండు పర్యాయాయాలు రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి ఇందుకు నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బిఎస్ఎన్ కిరణ్ యాదవ్, మోహన్ ముదిరాజ్, చంద్రిక ప్రసాద్, మహమ్మద్ ఖాజా, రాణి, రవి గౌడ్, రాజు గౌడ్, బాబురావు, వెంకటేష్, శివ, విజయ్, కిరణ్, పాండు, వంశీ, గోపాలరావు, అడ్డు నరేష్, వినోద్, భీమ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

**కొండాపూర్ డివిజన్ పరిధిలో...**

డివిజన్ పరిధి ప్రేమ్ నగర్ బి బ్లాక్ లో డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ నేతృత్వంలో బిఆర్ఎస్ పార్టీ 24 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే అరికెపూడి కార్పొరేటర్ తో కలిసి మాట్లాడుతూ... తొమ్మిదిన్నర సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించిన ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమమే తారకమంత్రంగా లక్షల కోట్ల రూపాయలు వెచ్చించి కలలో సైతం ఊహించనటువంటి అద్భుతమైన ప్రగతిని సాధించిందన్నారు. మరో మారు రాష్ట్ర ప్రజలు బిఆర్ఎస్ పార్టీని ఆదరించి 17 పార్లమెంటు స్థానాలను తమకు బహుమానంగా అందించాలని ఎమ్మెల్యే గాంధీ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ కార్యదర్శి జె. బలరాం యాదవ్, సీనియర్ నాయకులు రూపా రెడ్డి, డాక్టర్ రమేష్, అశోక్ సాగర్, గిరి గౌడ్, యాదగిరి, శ్యామల, ఆబేద్ అలీ, తిరుపతి యాదవ్, నీలం లక్ష్మణ్ ముదిరాజ్, కేశం కుమార్, ముదిరాజ్, స్వామి సాగర్, ప్రభాకర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం



**కొడంగల్ ఏప్రిల్ 27(జనం సాక్షి):** వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలం హస్నాబాద్ గ్రామములో మహబూబ్ నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి వంశీ చెంద్ రెడ్డినీ భారీ మెజారిటీతో గెలిపించాలని కార్య కర్తలను కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పకిరప్ప కాంగ్రెస్ పార్టీ గ్రామ పెద్దలు నాయకులు.కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకుల విస్తృత ప్రచారం



**చేవెళ్ల, ఏప్రిల్ 27 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపు లక్ష్యంగా శనివారం నాడు చేవెళ్ల మండల పరిధిలోనీ చన్వల్లి, ఇక్కారెడ్డి గూడ గ్రామాలలో డిసిసి ఉపాధ్యక్షుడు బండారీ ఆగి రెడ్డి, ముడీమ్యాల సొసైటీ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, డిసిసి కార్యదర్శి పెంటయ్య గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, పామేన మాజీ సర్పంచ్ దావల్గారి గోపాల్ రెడ్డి, ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ...చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గెలుపు ఖాయం అన్నారు. నిత్యం ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ఆపదలో ఉన్నవారికి నేను ఉన్నానని భరోసా ఇచే ప్రజా నేత రంజిత్ రెడ్డి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని చేవెళ్ల అభివృద్ధి రంజిత్ రెడ్డి తోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు రంజిత్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న 6 గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గోపాల్ యాదవ్, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, భీమయ్య, గుండన్నగారి ప్రభాకర్ రెడ్డి, ఎస్ జంగా రెడ్డి, కృష్ణారెడ్డి, ప్రభాకర్ రెడ్డిమండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్, అత్తెల్లి రవీందర్ రెడ్డి, సుశాంత్, రాజు, జనార్ధన్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## విశ్వకర్మ సంఘం అభివృద్ధికి కృషి చేయండి

**బీజేపీ చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని కోరిన మండల విశ్వకర్మ సంఘం సభ్యులు**



**మొయినాబాద్,ఏప్రిల్ 27,(జనం సాక్షి):** ఎన్నో ఏళ్ల నుంచి కులవృత్తినే నమ్ముకొని జీవనం సాగిస్తున్నామని నేటికీ మా పరిస్థితి దయనీయమైన స్థితిలో ఉందని మా విశ్వకర్మ సంఘం అభివృద్ధికి కృషి చేస్తే మీకు రుణపడి ఉంటామని మొయినాబాద్ మండల విశ్వకర్మ సంఘం సభ్యులు బీజేపీ చేవెళ్ల అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని కలిసి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండల పరిధిలోని అండాపూర్ గ్రామానికి వచ్చిన ఆయనను సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. చేవెళ్ల నియోజకవర్గం లో విశ్వకర్మ సంఘం కుటుంబ సభ్యుల ఓట్లు దాదాపు లక్ష వరకు ఉంటాయని ఆయనకు వివరించారు. ఎన్నో ఏళ్ల నుంచి కులవృత్తినే నమ్ముకుని జీవనం సాగిస్తున్నామని ఎంతమంది ప్రజాప్రతినిధులు మారిన తమ బతుకులు మారలేదని మొరపెట్టుకున్నారు. తమ సంఘ అభివృద్ధికి కృషి చేస్తే మీకు మద్దతు ప్రకటించడం జరుగుతుందని చెప్పారు. దీంతో కొండా విశ్వేశ్వర్ రెడ్డి సానుకూలంగా స్పందించి విశ్వకర్మ సంఘం సభ్యుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు సంఘం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రత్నం, బీజేపీ సీనియర్ నాయకుడు ప్రభాకర్ రెడ్డి, మొయినాబాద్ మండల విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు రాంపల్లి సంతోష్ కుమార్ చారి, గౌరవ అధ్యక్షుడు వడ్ల నరసింహ చారి, ఉపాధ్యక్షుడు రాజగోపాల చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ చారి, చేవెళ్ల విశ్వకర్మ సంఘం బ్రహ్మగిరి క్షేత్రం అధ్యక్షుడు లింగం చారి, రమేష్ చారి, దర్శన్, హిమాయత్ అశోక్ చారి, కర్ణం నరేందర్ చారి, శ్రీరాం నగర్ మహేందర్ చారి సంఘం సభ్యులు ఉన్నారు.

## దేశంలో సమర్థవంతమైన పాలన భాజపా అందిస్తుంది



**రాజేంద్రనగర్ ఏప్రిల్ 27( జనం సాక్షి) :** దేశంలో నిస్వార్ధంగా, అవినీతి రహిత పాలన అందిస్తూ ప్రపంచ దేశాలు సైతం ప్రధాని నరేంద్ర మోదీ పాలనపై హర్షిస్తున్నాయని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే కాన్టెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా రాజేంద్ర నగర్ నియోజక వర్గ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని పద్మశాలీపురం, సాయిబాబా నగర్, బాబుల్ రెడ్డి నగర్ లో అయన విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుంభకోణాల పార్టీతో మాకు పోటీ లేదు





ప్రభుత్వం పై సానుకూలత ఉందన్నారు. అభివృద్ధిని చూసి ఆకర్షితులై దేశవ్యాప్తంగా బిజెపి పార్టీలో చేరుతున్నారు. 2019లో 303 సీట్లు బిజెపి ప్రభుత్వానికి ప్రజలిచ్చారు. 2024 లో ఆప్ కీ బార్ చార్సోపార్ అనే నినాదంతో ప్రజల ముందుకు బిజెపి వెళ్తుందన్నారు. గతంలో బిఆర్ఎస్ ఎంపీగా ఉన్న రంజిత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కాంగ్రెస్ పార్టీలో చేరి చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థిగా మరోసారి ముందుకు వచ్చారన్నారు. ప్రభుత్వంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీలో చేరే నాయకునికి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. నువ్వు కేవలం ఎన్నికల సమయంలో జంపింగ్ లాంటి వారు అన్నారు. అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీలో చేరే నాయకుడు రంజిత్ రెడ్డి . కొండా విశ్వేశ్వర్ రెడ్డి బిజెపి చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా చేవెళ్ల ప్రజల ముందుకు వచ్చారు, గతంలో ఎంపి గా ఉండి ఎన్నో అభివృద్ధి పనులు పూర్తిచేసి మరోసారి ప్రజల ఆశీర్వాదం కోసం మీ ముందుకు వచ్చారన్నారు. మోడీ ప్రభుత్వంలో దేశ ఆర్థిక ప్రగతి వేగంగా జరుగుతుంది, తెలంగాణలో బిజెపి అత్యధిక ఎంపీ సీట్లు సాధించి తెలంగాణ లో పాగా వేయాలన్నారు. మోడీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అన్ని వాగ్దానాలను పూర్తిచేసి మరోసారి ప్రజల ముందుకు వచ్చిందన్నారు. దేశ ప్రజలకు లాభదాయకమైన అనేక కొత్త చట్టాలను పార్లమెంటులో ప్రవేశపెట్టింది, 400 పైచీలకు ఎంపి స్థానాలు బిజెపి దేశంలో గెలుస్తుంది అన్నారు. 400 పై చీలుకు ఎంపీ సీట్లలో చేవెళ్ల ఎంపీ సీటు ముందు వరుసలో ఉండాలన్నారు. ప్రజలు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీజేవైఎం నాయకులను కోరారు. చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గెలుస్తున్నామని ధీమాతో భూత్ కాదు గెలిచేంతవరకు 13వ తారీకు సాయంత్రం ఐదు గంటల వరకు చివరి ఓటు వేసేంతవరకు పోలింగ్ బూత్ల దగ్గరే ఉండాలన్నారు. అధ్యక్షులు బీజేవైఎం నాయకులు బిజెపి నాయకులు అందరూ కలిసికట్టుగా ప్రతి ఇంటికి వెళ్లి మోడీ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని కోరాలన్నారు. ఓటు వేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు, ప్రజలని ఇంటి వద్ద నుంచి పోలింగ్ బూత్ వరకు తీసుకొచ్చే ప్రయత్నం బిజెపి నాయకులు బీజేవైఎం నాయకులు బూత్ అధ్యక్షులు చేయాలని కోరారు. ప్రజలు అభివృద్ధి వైపు ఉన్నారు, ప్రజలు సంక్షేమ వైపు ఉన్నారు, ప్రజలు మోడీ ప్రభుత్వం వైపు ఉన్నారు, ఈసారి 400 పై చీలుకు ఎంపీ సీట్లు సాధిస్తామన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా దేశాన్ని ఏలిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో అవినీతి ఆరోపణలు ఉన్నాయి. పది సంవత్సరాలుగా మోడీ ప్రభుత్వంలో ఎలాంటి మచ్చ లేకుండా నీతి నిజాయితీ నికస్సుగా ప్రజల ముందుకు వచ్చామన్నారు. మూడోసారి ముచ్చటగా మోడీ ప్రభుత్వానికి 400 సీట్లు వస్తున్నాయి. చేవెళ్ల అభివృద్ధికి నాంది పలుకుతున్నామన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ఆరోపణలు చేసిన నీతి నిజాయితీ గల నాయకునిగా మీ ముందుకు వచ్చానన్నారు. భారీ మెజార్టీతో నన్ను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతల నందకిషోర్, బీజేవైఎం మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, మున్సిపల్ అధ్యక్షులు వంశీ యాదవ్, సిద్దు, బాతుకు శ్రీనివాస్, దేవేందర్, బండి శ్రీను, శ్రీకాంత్, నర్సింగ్, రాజు, గొల్లపల్లి స్వామి, అశ్విన్, కుమార్, నారాయణ, ఉదయ దాస్, పట్టాభి, అభిరాం, యోగేష్, మైపాల్ రెడ్డి, రాజిరెడ్డి, భాస్కర్ రెడ్డి, గురువారెడ్డి, కిట్టు, సిద్దేశ్వర్, బీజేవైఎం నాయకులు, బూత్ అధ్యక్షులు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని ఆశీర్వదించండి

### ఇంటింటి ప్రచారంలో అపర్ణ రెడ్డి



**శంషాబాద్, ఏప్రిల్ 27 (జనంసాక్షి ) :** శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కోత్వాల్ గూడ లో బిజెపి బూత్ అధ్యక్షులు రాజిరెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సోదరీ అపర్ణ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మంచి మనసున్న చేవెళ్ల నియోజకవర్గం పై పట్టు సాధించిన బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని ఆశీర్వదించండి అంటూ అపర్ణ రెడ్డి శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అపర్ణ రెడ్డి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వంలో దేశం స్థితిగతులు మారనున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎన్నో అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న కేంద్ర మంత్రులను చూసాం నేడు మోడీ ప్రభుత్వంలో ఎలాంటి మచ్చ లేకుండా పది సంవత్సరాలు దేశ అభివృద్ధికి తోడ్పడుతున్నారు. దేశం ఆర్థిక రంగంలో ప్రపంచంలోనే మూడో స్థాయికి ఎదగబోతుందన్నారు. గత రెండు సంవత్సరాల నుంచి దేశం మొత్తం ఉచిత రేషన్ బియ్యాన్ని ప్రజలకు అందిస్తున్నారు. కరోనా కష్టకాలంలో మోడీ ప్రభుత్వం దేశీయంగా కరోనా టీకా ను తయారుచేసి రెండు డోసులతోపాటు బూస్టర్ డోస్ ను 100 కోట్ల మంది జనాభా ఇవ్వగలిగిందన్నారు. సంకల్పం గొప్పదైతే సాధ్యం కానిది ఉండదు అన్నారు. దేశం గురించి చేవెళ్ల నియోజకవర్గం గురించి తన సోదరుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్ని వ్యాపారాలను వదిలి ప్రజా శ్రేయస్సు కోసం బిజెపి పార్టీలో చేరారు అన్నారు. మోడీని ఆదర్శంగా తీసుకొని నూతన రాజకీయ ప్రస్థానాన్ని మొదలు పెట్టారన్నారు. చేవెళ్ల నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే బిజెపి చేవెళ్ల అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జగ్జీవన్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, రాజు, మధు, శివయ్య, మహేష్ రెడ్డి, యాదగిరి పలువురు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ఇంటింటీకి ప్రచారం



**ఎల్బీనగర్. ఏప్రిల్ 27 (జనం సాక్షి) :** పార్లమెంట్ ఎన్నికల్ల ప్రచారంలో భాగంగా మల్కాజ్గిరి బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సోదరులు నర్సింహారెడ్డి చైతన్యపురి డివిజన్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, ఎల్ బి నగర్ బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ రవి ముదిరాజ్, డివిజన్ లోని ద్వారకాపురం, గణేష్ పురి, హనుమాన్ నగర్ కాలనీలలో మహిళా నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో కనకదుర్గ గుడి డైరెక్టర్ కృష్ణ, కార్మిక శాఖ అధ్యక్షులు జలంధర్, ఎస్ సి సెల్ నాయకుడు పులి కిరణ్, స్టూడెంట్ వింగ్ అధ్యక్షులు నవీన్,మహిళా నాయకులు పావని, సంగీత, అర్చన, కవిత, జ్యోతి, మంగ, శారద, రాజేశ్వరి తదితరులు పాల్గొనడం జరిగింది,

## ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు: పి శ్రీధర్



**మల్కాజిగిరి,ఏప్రిల్ 27(జనంసాక్షి) :** విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ప్రొబెల్స్ గార్డెన్ పాఠశాల నిర్వాహకులు శ్రీధర్ పేర్కొన్నారు.శనివారం పాఠశాలలో 2023-24 సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు అవార్డులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత 56 సంవత్సరాలుగా విద్యారంగంలో తమకు సుదీర్ఘ అనుభవం ఉందని తెలిపారు. విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలతో విద్యను బోధిస్తామని, వారికి ఇష్టమైన రంగంలో ప్రత్యేక శ్రద్ధతో విద్య బోధిస్తామన్నామని, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. విద్యార్థులకు చదువు తోపాటు క్రీడలలో కూడా రాణించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. వేసవి సెలవులలో పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీధర్ విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. వేసవి సెలవులు వచ్చాయంటే విద్యార్థులు అల్లరిగా బయట తిరుగుతారని వారిని జాగ్రత్తగా గమనిస్తూ బయటకు వెళ్లకుండా చూడాలన్నారు. ముఖ్యంగా ఫోన్లు ఇవ్వకూడదని, బయటకి వెళ్తే ఎవరైనా తోడుగా వెళ్లాలని, పిల్లలకు బైకులు,స్కూటీలు ఇవ్వకూడదని, క్వారీలు,బావుల వద్దకు పిల్లలని వెళ్లనివ్వకూడదని సూచించారు.



## మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందించాలి

### నూతన ఆస్పత్రిని ప్రారంభించిన అందెల

**మహేశ్వరం, ఏప్రిల్ 27( జనం సాక్షి) :** ప్రమాదాలకు గురై ఆస్పత్రికి వచ్చే క్షతగాత్రులకు డబ్బులు లేకున్నా... అత్యవసర వైద్య సహాయం అందించాలని కోరారు మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ శనివారం మన్నాన్ పల్లి చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన విజయ్ చంద్ర ఆస్పత్రిని అందెల శ్రీరాములు ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వైద్య వృత్తి ఎంతో పవిత్రమైందన్నారు. వచ్చే పేద రోగులకు మానవతా దృక్పథంతో చికిత్స అందించాలని కోరారు.ఆస్పత్రి యాజమాన్యం కొర్ర స్రవంతి, బొజ్జం ప్రవీణ్ కుమార్‌లను అభినందించారు అందెల. ఈకార్యక్రమంలో శ్రీరాములు యాదవ్ తోపాటు బీజేపీ ప్రజాప్రతినిధులు శ్రీశైలం గౌడ్, కుండె వెంకటేష్, చంద్రయ్య గౌడ్, పెండ్యాల యాదయ్య, నందీశ్వర్, జైపాల్ రెడ్డి, భరత్, శివ యాదవ్, రాజు, శ్రీశైలం, శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి కేఎస్ఆర్ ట్రస్ట్ ఆర్థిక సాయం



**దోమ ఏప్రిల్ 27(జనం సాక్షి) :** దోమ మండల పరిధిలోని, మోత్కూర్ గ్రామ పరిధిలోని చెంచు కాలనీలో నిరుపేద కుటుంబానికి చెందిన కుక్కల అంజిలయ్య శుక్రవారం రోజు అకాల మరణం చెందారు.ఈ విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి భౌతిక దేహానికి నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల కోసం ఆర్థిక సాయం అందించినా కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ శరత్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో లింగయ్య,జమీల్, వెంకటయ్య, శ్రీనివాస్, కుటుంబ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కురుమల ఆత్మీయ సమ్మేళానాన్ని విజయవంతం చేద్దాం.



**మల్కాజిగిరి,ఏప్రిల్ 27(జనంసాక్షి) :** ఈనెల 29న హైదరాబాద్ గాంధీ భవన్‌లో జరిగే కురుమల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా ఉన్న కురుమలు తరలిరావాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోటికే చంద్రశేఖర్ కురుమ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో పాటు కురుమ సంఘం నాయకులు హాజరు అవుతారని తెలిపారు.ఈ సమావేశంలో కురుమలకు సంబంధించిన పలు డిమాండ్లను సీఎం రేవంత్ రెడ్డికి వివరిస్తామని చెప్పారు.డిమాండ్లలో ముఖ్యంగా ట్యాంక్ బండ్ పై తెలంగాణ రైతంగా సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహం ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలని, ప్రభుత్వంలో ఉన్న కార్పొరేషన్లను కురుమలకు కేటాయించాలన్నారు. గాంధీ భవన్లో జరిగే మొదటి కురుమల ఆత్మీయ సమావేశానికి కురుమలంతా పెద్దఎత్తున తరలిరావాలని మోటికే చంద్రశేఖర్ కురుమ పిలుపునిచ్చారు.

## కొండా సమక్షంలో బిజెపిలోకి సింగాపురం యువకులు



**శంకర్ పల్లి, 27 ఏప్రిల్ (జనంసాక్షి) :** నరేంద్ర మోదీ పాలనను కొనసాగించేందుకు దేశంలోని యువకులంతా కృతనిశ్చయంతో పని చేస్తుననారన్నారని చేవెళ్ల లోక్ సభ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి మున్సిపాలిటీ సింగాపురం వార్డుకు చెందిన సుమారు 50 మంది యువకులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. వారికి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా బీజేపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ఇప్పుడిప్పుడే యువతీ యువకులకు అవగాహన ఏర్పడుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రం పంపించిన నిధులను తమవిగా ప్రచారం చేసుకుంటున్నాయని ఆరోపించారు. ఇటీవల బీజేపీలోకి భారీగా చేరికలు పెరిగాయని కొండా విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. దేశ వ్యాప్తంగా ప్రజలు నిర్ణయం తీసుకున్నారని, మోడీకి ఓటు వేయాలన్నారు. కాబట్టి చేవెళ్ల పార్లమెంట్ ప్రజలు ఓటు శాతం పది రెట్లు పెంచి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బిజెపిని గెలిపించాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి కోరారు. లోక్ సభ ఎన్నికల్లో చేవెళ్ల నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీ తనకు దక్కనుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తామంతా కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపులో భాగం కావాలన్న లక్ష్యంతోనే బీజేపీలో చేరామని పార్టీలో చేరిన యువకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్, బీజేపీ కార్యకర్తలు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ జెండాను ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



**శంషాబాద్, ఏప్రిల్ 27 (జనంసాక్షి) :** బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు దూడల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తో కలిసి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయి నాలుగు నెలలు గడుస్తున్న సాగునీరు తాగునీరుకు గ్రామాల్లో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఎద్దేవా చేశారు. అబద్ధపు గ్యారెంటీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ఆరోగ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై గ్రామాల్లో వ్యతిరేకత మొదలైంది అన్నారు. బిఆర్ఎస్ పార్టీ పై ప్రజల్లో ఇంకా నమ్మకం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేసేదాకా వదిలే ప్రసక్తి లేదన్నారు. రెండు లక్షల రుణమాఫీని కాంగ్రెస్ పార్టీ రైతులను కట్టవద్దు అంది. ప్రభుత్వం ఏర్పాటై నాలుగు నెలలు గడుస్తున్న రైతు రుణమాఫీకి దిక్కు లేదన్నారు. తెలంగాణ రైతులకు ఇప్పటివరకు రైతుబంధు అందలేదు, దళిత బంధు లేదు, రుణమాఫీ దిక్కులేదు, కెసిఆర్ కిట్టు అందుబాటులో లేదు, బీసీ ఎస్సీ మైనార్టీ రుణాలకు తావు లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరితమైన వాగ్దానాలే తప్ప ప్రజలకు రైతులకు మంచి చేయాలని ఉద్దేశం ఏనాడు లేదని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తీవ్రంగా మండిపడ్డారు. కార్యక్రమంలో జడ్పిటిసి నిరటి తన్విరాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ గోపాల్ యాదవ్, కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు నిరటి రాజు, మంచర్ల శ్రీనివాస్, కృష్ణ, ప్రభు, జిట్టేసిద్దులు, ఉదయ్ గౌడ్, సంతోష్ గౌడ్, రవి నాయక్, మోహన్ రావు, అశోక్, పవన్ కుమార్ గౌడ్, రమేష్, హనుమంతు ముదిరాజ్, రాజేందర్,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రంజిత్ రెడ్డికి మద్దతుగా మహిళ కాంగ్రెస్ నాయకుల ప్రచారం





### కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే మహిళలకు అనేక సంక్షేమ పథకాలు.

తాండూరు ఏప్రిల్ 27(జనంసాక్షి) : మున్సిపల్ పరిధిలో చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి మద్దతుగా పట్టణంలో పలు ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారంలో గడ్డం సీతాదేవి మరియు తాండూర్ ఎమ్మెల్యే సతీమణి బుయ్యని అరుణతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డికి మరోసారి అవకాశం ఇవ్వాలని మహిళలతో చర్చించారు.

శనివారం పురస్కరించుకొని రసూల్ పూర్ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్ కల్వ సుజాత, రాష్ట్ర ఓబీసీ సెల్ కన్వీనర్ సునీత సంపత్ ,మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు శోభా రాణి ,మున్సిపల్ చైర్మన్ స్వప్న పరిమళ్ , కౌన్సిలర్లు నీరజా బాల్ రెడ్డి,పట్టోళ్ళ రత్నమాల నర్సింహులు ,వైస్ యంపిపి మధులత తోపాటు పలువురు మహిళ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# విశ్వకర్మలందరూ ఐక్యంగా ఉండాలి

- హక్కులు సాధించుకునేంతవరకు పోరాడాలి
- జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి



**మొయినాబాద్ ఏప్రిల్ 27 (జనం సాక్షి) :** విశ్వకర్మ లందరూ ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకునేందుకు పోరాడాలని... ఎన్ని ప్రభుత్వాలు మారినా విశ్వబ్రాహ్మణుల పరిస్థితులు మారడం లేదని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి పేర్కొన్నాడు. శనివారం మండల పరిధిలోని హిమాయత్ నగర్ గ్రామంలోని జరిగిన చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం బీజేపీ ఓబీసీ సామాజిక సమ్మేళనం సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొనగా మండల విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు రాంపల్లి సంతోష్ కుమార్ చారి ఆధ్వర్యంలోని సంఘం సభ్యులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. కులవృత్తుల అభివృద్ధి కోసం మోడీ ప్రభుత్వం ఎంతో చేస్తుందని విశ్వకర్మలందరూ ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకునేందుకు ఏకతాటిపై ఉండాలని చెప్పారు. అంతరించిపోతున్న కులవృత్తులను మళ్లీ సమాజంలోకి తీసుకువచ్చేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విశ్వకర్మ యోజన కింద రుణాలను మంజూరు చేస్తుందని వీటిని ప్రతి ఒక్క విశ్వకర్మ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తెలంగాణలో జరుగుతున్న పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి పార్లమెంటు నియోజకవర్గం లో లక్షకు పైగా విశ్వకర్మలు ఉంటారని వారందరూ ఏకతాటిపై ఉంటే అభ్యర్థి గెలుపు, ఓటమి పై ప్రభావం చూపుతుందని మన సామాజిక వర్గానికి మంచి చేసేవారినే ఎన్నుకునేందుకు విశ్వకర్మలు కృషి చేయాలని సూచించారు. ఆచారిని కలిసిన వారిలో మండల విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు సీనియర్ జర్నలిస్టు రాంపల్లి సంతోష్ కుమార్ చారి, గౌరవ అధ్యక్షుడు వడ్ల నరసింహ చారి, ఉపాధ్యక్షుడు రాజగోపాలాచారి, మండల కోశాధికారి రమేష్ చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ చారి, సంఘం సభ్యులు దర్శన్, వడ్ల అశోక్ చారి, కర్ణం నరేందర్ చారి తదితరులు ఉన్నారు.



## బిఆర్‌యస్ పార్టీకి ప్రధాన కార్యదర్శి పి. మహేష్ రాజీనామా

**రాజేంద్రనగర్ :** టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పలువు చెరువు మహేష్ తో పాటు అతని బృందం రాజీనామా చేశారు. శనివారం ఉప్పర్ పల్లి పార్టీ కార్యాలయంలో తన అనుచర బృందంతో కలిసి మూకుమ్మడిగా రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గెలుపుకోసం మా వంతు కృషి చేయుటకు బి ఆర్ యస్ పార్టీకి రాజీనామా చేశామని, త్వరలో కాంగ్రెస్ పార్టీ లో చేరుటకు నాయకులు కార్యకర్తల మహిళా సంఘాల సలహా సూచనతో ఒక నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు. బిఆర్‌యస్ పార్టీ సీనియర్ నాయకుల ఎ. జంగయ్య (జాన్ పాల్ ) పి.మహేందర్, ఎ.విశాల్, ఎ.అరుణ్ బాబు, పి.సుధాకర్, జగన్ ,పి. శ్రీనివాస్, వి. మహేష్, సురేష్, కిరణ్ కిషోర్, కుమార్, ఎ.రాజ్ కుమార్, ఎ.శ్రీనివాస్, అఖిల్ ముదిరాజ్ ,కుమ్మరి శాంతి కుమార్, ఎ. ప్రశాంత్, సందీప్, ప్రేమ్ చంద్, రాజు, కృష్ణ ,మనోహర్ ,ప్రమీల పుష్ప,జయమ్మ, సత్యమ్మ గోల్కొండ జయమ్మ దివ్య, ఆనంద్ కుమార్, కిరణ్, పి. వెంకటేష్ లక్ష్మణ్ మూకుమ్మడిగా బి ఆర్ యస్ పార్టీకి రాజీనామా చేశారు.

## చేవెళ్ల పార్లమెంట్ బిసి అభ్యర్థి జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను గెలిపిద్దాం

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 3 (జనం సాక్షి) :**
చేవెళ్ల భారాస బీసీ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.

శనివారం రాజేంద్రనగర్ నియోజకవర్గం మైనార్టీ, భారాస మహిళల పార్టీ ఆత్మీయ సమ్మేళనం 2000మంది మహిళల తో మైలార్దేవ్ పల్లి డివిజన్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మహమ్మద్ అలీ, బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పి. పురుషోత్తంతో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ బిజెపి పార్టీలు మోసపూరిత హామీలు ఇస్తూ ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారని, ఆరు గ్యారెంటీలు అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసం ప్రజలు గుర్తించారని పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ని గెలిపించాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా టిపిసిసి ఓబీసీ కన్వీనర్ సునీత సంపత్‌కు సన్మానం

**తాండూరు ఏప్రిల్ 27(జనంసాక్షి)** టిపిసిసి ఓబీసీ కన్వీనర్ సునీత సంపత్‌ను అంతారం తండా భూకైలాస్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాంజీ రాథోడ్ ఆధ్వర్యంలో టిపిసిసి ఓబీసీ కన్వీనర్ సునీత సంపత్ కు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ గిరిజనుల అబివృద్ధికి తమవంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రతిరోజు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించేందుకు తోడుపాటు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో రాజు రాథోడ్, గోవింద్ రాథోడ్, భద్రపవార్, నారాయణ పవర్, నర్సింగ్ రాథోడ్, దేవరాథోడ్, దాసు రాథోడ్, సంతోష్ రాథోడ్,హన్యాచవాన్, రాము చౌహన్, రాజు జరుపల, హిర జరుపల, రమేష్ జరుపల, తదితరులు పాల్గొన్నారు.

### మైనార్టీలను అడ్డం పెట్టుకొని..

## కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలు

### బైక్ ర్యాలీలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**శేరిలింగంపల్లి, 27 ఏప్రిల్ (జనంసాక్షి) :**
మైనార్టీల ఓటు బ్యాంకు అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేసేందుకు కాంగ్రెస్ నాయకులు ప్రయత్నిస్తున్నారని చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కొండాపూర్ డివిజన్ లోని మార్తాండ నగర్ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో పూజలు చేసి అనంతరం నిర్వహించిన బైక్ ర్యాలీలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఇండియా కూటమిలో ప్రధాన మంత్రి ఎవరు చెప్పుకోలేని స్థితిలో ఉన్నారన్నారు. మైనార్టీల జపం చేస్తున్నా కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ తన పార్లమెంటు స్థానాన్ని విడిచిపెట్టి పారిపోయి కేరళలో పోటీ చేస్తున్నారని ఆరోపించారు. ఎక్కడ మైనార్టీలు ఎక్కువ ఉంటే అక్కడ నుండి పోటీ చేసి గెలవాలని రాహుల్ గాంధీ ప్రయత్నిస్తున్నారని కొండ విమర్శించారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజలు మోడీ నాయకత్వాన్ని బలపరిచేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పిన విశ్వేశ్వర్ రెడ్డి పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి పార్టీ 400 పైచిలుకు స్థానాలను కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. హఫీజ్ పేట లోని మార్తాండ నగర్ నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ కొండాపూర్ మీదుగా కొత్తగూడ చౌరస్తా వరకు సాగింది. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్, పలువురు బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

## బి.జె.పిలో చేరిన అమ్డాపూర్ గ్రామస్థులు...



**మొయినాబాద్,27,(జనం సాక్షి) :**
బీరంగా రెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం అమ్డాపూర్ గ్రామంలో చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి నాయకత్వాన్ని బలపరిచేందుకు బిజెపి నాయకులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మరియు మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం అద్వర్యంలో సుమరు 50 మంది బి.జె.పి పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి.జె.పి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రభాకర్ రెడ్డి, కంజర్ల ప్రకాష్, చేవెళ్ల నియోజికవర్గం ఓబిసి మోర్చా సెల్ కన్వీనర్ ఎల్గాని వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకుడు తాళ్ల శ్రీనివాస్ గౌడ్ పార్టీ లో చేరిన వాలు మాజీ ఎంపీటీసీ సామ రాంరెడ్డి నారంరెడ్డి టి నరేందర్ రెడ్డి వడ్ల శంకర్ చారి శేరిరాంరెడ్డి అభిలాష్ రెడ్డి సిద్ధు యాదవ్ శివ కుమార్ తరుణ్ క్రాంతి శ్రీనివాస్ కన్నా పాల్గొన్నారు.

## దేశానికి ప్రధాని మోడీ కావాలంటే కష్టపడి బీజేపీని గెలిపించుకుందాం

### జాతీయ బీసీ కమీషన్ మాజీ సభ్యులు తల్లోజి ఆచారి



మొయినాబాద్,ఏప్రిల్ 27(జనం సాక్షి):మూడవ సారి ప్రధానమంత్రి నరేంద్రమోడీ కావాలంటే నాయకులు, కార్యకర్తలు శ్రమించి కష్టపడాలని జాతీయ బీసీ కమీషన్ మాజీ సభ్యులు తల్లోజి ఆచారి అన్నారు. శనివారం మండల పరిధిలోని హిమాయత్ నగర్ కంజర్ల ప్లాజాలో రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా సామాజిక సమ్మేళనాన్ని అధ్యక్షుడు దుద్దాల లక్ష్మినారాయణ అధ్యక్షతన పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సమావేశానికి చేవెళ్ల, రాజేంద్రనగర్, మహేశ్వరం, శేరిలింగంపల్లి నియోజకవర్గాల నుంచి ఓబీసీ మోర్చా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తల్లోజి ఆచారి పాల్గొని ఆయన మాట్లాడుతూ దేశంలో నరేంద్రమోడీ వచ్చిన తరువాతనే రూపు రేఖలు మారిపోయాయన్నారు. గత 2014లో బీజేపీకి అంతంత పట్టు ఉన్నా ప్రస్తుతం నరేంద్రమోడీతోనే దేశం అంతటా అన్ని రాష్ట్రాల్లో బీజేపీ పవనాలు వీస్తున్నాయని పేర్కొన్నారు. ప్రధానిగా ఉండి ఒక్కరోజు సెలవు తీసుకోలేదని తెలిపారు. ఆయన లక్ష్యం దేశంలో 400 సీట్లు గెలిచేందుకు కృషి చేస్తున్నారని అందులో చేవెళ్ల సీటును కూడా గెలిపించి ప్రధానమంత్రికి బహుమతిగా ఇద్దామన్నారు. 500 ఏళ్ల రామజన్మభూమి సమస్య పరిష్కారం కానిది ప్రస్తుతం ప్రధానమంత్రిగా ఉన్న నరేంద్రమోడీ పరిష్కరించి రామాలయం నిర్మించారన్నారు. 370 ఆర్టికల్ సమస్య 70 సంవత్సరాల నుంచి పరిష్కారం కానిది మోడీ హయాంలోనే అయిందన్నారు. గత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్బి రామారావు ముఖ్యమంత్రిగా ఉండి 33 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించారని అలాంటి మహనీయులు గ్రామీణ ప్రాంతాల నుంచి యువతను రాజకీయంగా ఎదిగేందుకు కృషి చేసిన మహనీయులను గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి 33 శాతం ఉన్న రిజర్వేషన్లో నాలుగు శాతం తగ్గించారని దుయ్యబట్టారు. ఆరు గ్యారెంటీలు హామీలు గుప్పించి గెలిచిన రేవంత్రెడ్డి ఏవి ని ఆరు గ్యారెంటీలు, మహిళలకు 2500 ఇస్తామని అబద్ధాల మాటలేనా అని ప్రశ్నించారు. నిత్యం తుపాకులతో అల్లాడే కాశ్మీర్లో ఆర్టికల్ 370 రద్దు వంటి ఎన్నో సమస్యలను నరేంద్రమోడీ పరిష్కరించడం జరిగిందన్నారు. బీసీలకు కేంద్రీయ విద్యాలయాలతో పాటు అనేక యూనివర్సిటీలలో 27 శాతం రిజర్వేషన్లు సక్రమంగా అమలు చేయకపోతే తాను బీసీ కమీషన్ సభ్యులుగా ఎన్నికైన అధికారులను పిలిపించుకోని ఆయా విద్యా సంస్థలకు నోటీసులు జారీ చేసి 27 శాతం బీసీ విద్యార్థులకు రిజర్వేషన్ అమలు అయ్యేటట్లు చేశానన్నారు. భారత దేశ ప్రధాని మన బీసీ కావడం అందరి అదృష్టమన్నారు. ప్రధాని ఎన్నడు బీసీనని ఎక్కడ చెప్పుకోలేదని పేర్కొన్నారు. తన తల్లి మరణిస్తే కేవలం రెండు గంటలు మాత్రమే అంతక్రియల్లో పాల్గొని తిరిగి దేశభవిష్యత్తుకై పాలనపై దృష్టిపెట్టి మహెూన్నత వ్యక్తి మోడీ అని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కటైనా అమలు చేశావా అని ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. కుటుంబ పాలనను గద్దె దించాలని బీజేపీ కోట్లాడితే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ పార్టీ చేసిందేమి లేదని విమర్శించారు. ఈ ఎన్నికల్లో దేశంలో 400 సీట్లు గెలుపొందడం ఖాయమని అన్నారు. నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేస్తే గెలుపే మనదని ఈ గెలుపును ఎవరు ఆపలేరని ఆయన పేర్కొన్నారు. ఇండియా కూటమి అభ్యర్థి ప్రకటించలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ముమ్మాటిని ఇస్లామిక్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అని ఆరోపించారు. ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీలురెండు ఒకటేనని బీజేపీని ఓడించాలని ప్రయత్నిస్తున్నాయని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ముస్లిం ఓట్లతో రాజకీయం చేస్తుందన్నారు. ఏదిఏమైనా చేవెళ్ల గడ్డపై బీజేపీ జెండాను ఎగరవేయాలని నరేంద్రమోడీ ప్రధాని కావడం ఖాయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్రెడ్డి మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు బీజేపీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. 11 రోజుల పాటు కష్టపడితే గ్రామాల అభివృద్ధి కోసం నేను నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో రంగారెడ్డి జిల్లా ఓబీసీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, చేవెళ్ల పార్లమెంట్ ఓబీసీ కన్వీనర్ ఎల్గని వెంకటేష్ గౌడ్, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు అశోక్యాదవ్, జిల్లా కార్యదర్శి అత్తపురం శ్రీనివాస్ గౌడ్, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె. ఎస్. రత్నం, కంజర్ల ప్రకాష్, రాష్ట్ర అధికార ప్రతినిధి విఠల్, రాష్ట్ర బీసీ జనరల్ సెక్రటరీ ఈశ్వరప్ప, రాష్ట్ర మాజీ సెక్రటరీ ప్రేమ్జిస్, నాయకులు శ్రీధర్, జే. సిద్ధప్ప, ఆంజనేయులు, బుచ్చిరాములు, మీర్పేట్ కార్పొరేటర్ భిక్షపతి, పీఏసీఎస్ మండల వైస్ చైర్మన్ దర్గ మహేందర్, నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆలోచించండి... ఆశీర్వదించండి





## చిన్నాపెద్దకు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు అభ్యర్థన

- దుబ్బాక నియోజకవర్గ వ్యాప్తంగా ప్రచార జోరు
- కాంగ్రెస్ శ్రేణుల భారీ ర్యాలీలు.. కిక్కిరిస్తున్న రోడ్లు

**పటాన్ చెరు/దుబ్బాక, ఏప్రిల్ 27 (జనంసాక్షి)** మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ఎన్నికల ప్రచారం శనివారం దుబ్బాక నియోజకవర్గంలో కొనసాగింది. మిరుదొడ్డి నుంచి ఆరంభమైన రోడ్ షో గాంధీచౌక్ వరకు చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్యులు ఎంపీ అభ్యర్థి నీలం మధుకు ఘన స్వాగతం పలికారు. ప్రచార కార్యక్రమానికి భారీ ఎత్తున మహిళలు తరలివచ్చారు. మిరుదొడ్డి నుంచి గాంధీ చౌక్ వరకు భారీ వాహనాలతో ర్యాలీ చేపట్టారు. దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎంపీ అభ్యర్థి నీలం మధు ప్రచార రథంలో అభివాదం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు. అక్బర్ పేట- భూంపల్లిలో మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ఎన్నికల ప్రచారం ధూమ్.. ధామ్ గా జరిగింది. మిరుదొడ్డి మండలం నుంచి బయలుదేరిన ఆయనకు అక్బర్ పేట- భూంపల్లిలో కాంగ్రెస్ పార్టీ నేతలు, ముఖ్యులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.

**ఆ పార్టీల హయంలో యువతకు అన్యాయం..**

పార్లమెంట్ ఎన్నికలలో పాలుపంచుకుంటున్న యువత ఒక్కసారి ఆలోచించి ఓటు వేయాలని మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. దుబ్బాక నియోజకవర్గం మిరుదొడ్డి మండల కేంద్రంలో రోడ్ షో తరువాత గాంధీచౌక్ కార్నర్ మీటింగ్ లో ఎంపీ అభ్యర్థి నీలం మధు మాట్లాడారు. దేశంలో అధికారంలో ఉన్నటువంటి బిజెపి, రాష్ట్రంలోని గత బీఆర్ఎస్ సర్కార్ యువతకు తీవ్రని అన్యాయం చేసిందని విమర్శించారు. లక్షలలో ఉద్యోగాలు ఇస్తా మంటూ నమ్మబలికి ఓట్లను దండుకున్నారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో తనను గెలిపిస్తే మెదక్ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానన్నారు. ఇందు కోసం తాను రాష్ట్రీయ, దేశీయ కంపెనీలతో మాట్లాడి ప్రతి ఆరు నెలలకు ఒకసారి జాబ్ మేళా నిర్వహిస్తానని నీలం మధు హామీ ఇచ్చారు. అనంతరం మిరుదొడ్డి మండలం నుంచి బీఆర్ఎస్ పార్టీ నేతలు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. మిరుదొడ్డి ఎంపీపీ గజ్జల సాయిలు, పిఏసిఎస్ చైర్మన్ రాజలింగారెడ్డి, మాజీ జెడ్పిటిసి నరసింహులు, కోపరేటివ్ డైరెక్టర్లు అల్వాల నాగులు రవి, నరసింహులు, పుట్టలయ్య, మంగలి నరసింహులు, యాదయ్యలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు.





### నీలం మధును గెలిపించుకుంటాం..

మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధును భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ముదిరాజ్ సంఘం వన మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ అన్నారు. దుబ్బాక నియోజకవర్గం కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డితో కలిసి అభ్యర్థి నీలం మధు సమ్మేళనానికి హాజరయ్యారు. సంఘం బాధ్యులు నీలం మధుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మన మహాసభ ఓయూ జెఏసి కన్వీనర్ డాక్టర్ మద్దెల సంతోష్, ప్రధాన కార్యదర్శి సలేంద్ర శివయ్య, సాంస్కృతిక విభాగం అధ్యక్షులు బుల్లెట్ వెంకన్న, భయ్యా వెంకటస్వామి, ఏపీ యువత అధ్యక్షులు ఏడుకొండలు, ఓయూ జెఏసి నాయకులు అల్లుడు జగన్, ఉప్పరి రంజిత్ పాల్గొన్నారు.



## అక్రమంగా తరలిస్తున్న విదేశీ మద్యం పట్టివేత



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 27 (జనం సాక్షి )** విదేశీ మద్యం మోజులో ప్రజలు పడి మోసపోయి అనారోగ్యం పాలు కావద్దని రాజేంద్రనగర్ ఎక్సైజ్ శాఖ పోలీసు తెలిపారు. శనివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీగా విదేశీ మద్యాన్ని రాజేంద్రనగర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం డిప్యూటీ కమిషనర్ రంగారెడ్డి జిల్లా దశరథ్, శంషాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కృష్ణప్రియ ఆధ్వర్యంలో ముంబాయ్ నుంచి హైదరాబాద్‌కు వస్తున్న ప్రైవేట్ బస్సు నంబర్ ఎపి09 డిజె9072 నెంబర్ తో అక్రమ విదేశీ మద్యం తరలిస్తున్న డ్రైవర్ తరలిస్తున్న డ్రైవర్ను పోలీస్ అకాడమీ చౌరస్తా వద్ద తనిఖీల్లో భాగంగా నకిలీ మద్యం 55 బాటిల్స్ ను పట్టుకుని బస్సు డ్రైవర్ హజరత్ ఆలీని అరెస్టు చేశారు.మద్యం విలువ సుమారు 4 లక్షల రూపాయలు ఉంటుందని, దీంతోపాటు బస్సును సీజ్ చేసిన ఎక్సైజ్ పోలీసులు. మద్యం సప్లై చేసిన నిందితుడిని, ముంబై ట్రాన్స్పోర్ట్ మేనేజర్ ని త్వరలో అరెస్టు చేస్తామని ఎక్సైజ్ శాఖ పోలీసులు తెలిపారు.

## ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి

**టిటిడి బోర్డు మెంబర్ సీతారంజింత్ రెడ్డి**



తాండూరు ఏప్రిల్ 27(జనంసాక్షి)ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలని టిటిడి బోర్డు మెంబర్ సీతారంజింత్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం తాండూరు పట్టణం ఆర్యవైశ్య ఓపెన్ ఆడిటోరియంలో ఆర్యవైశ్య యువజన సంఘం నూతన కార్యవర్గ పదవీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఆర్యవైశ్య యువజన సంఘము అధ్యక్షులు తర్లపల్లి భానుకుమార్ మరియు నూతన కార్యవర్గ పదవీ ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్రం ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత, ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, ఆత్మీయ అతిథులు మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమళ్,రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభఉపాధ్యక్షులు,యాలాల మండల ఎంపిపి తాళ్ళపల్లి బాలేశ్వర్ గుప్త,కుందా ప్రతిభ ఎండి సురేంద్రపురి హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను ప్రమాణ స్వీకారం గావించారు. ఈ సందర్భంగా టిటిడి బోర్డు మెంబర్ సీతారంజింత్ రెడ్డి మాట్లాడుతూ ఆర్యవైశ్యులు సమాజసేవలో సేవాభావంతో ముందుటారని అన్నారు.అదేవిధంగా మహిళలు కూడా అన్నిరంగాల్లో రాణించాలని తెలిపారు. ఆర్యవైశ్య యువజననూతన అద్యక్షకార్యదర్శుల కు శుభాకాంక్షలు తెలిపారు. సమాజాన్ని మరింత అబివృద్ధి చేయాలని సూచించారు. యువజన నూతన అద్యక్షులు తర్లపల్లి బాను మాట్లాడుతూ సమాజ అబివృద్ధి కి పాటుపడుతా మన్నారు. పట్టణంతో పాటు గ్రామాల్లో సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కోట్రిక విజయ లక్ష్మి, కల్వ రవికుమార్ ఆర్యవైశ్య యువజన సంఘం వ్యవస్థాపకుడు అధ్యక్షులు భీంశెట్టి అనిల్ కుమార్, ఆర్యవైశ్య యువజన సంఘం వ్యవస్థాపకుడు కార్యదర్శి కటకం శివకుమార్ అధ్యక్షులు, ఆర్యవైశ్య మహాసభ, వికారాబాద్ జిల్లా మాలె లక్ష్మణ్ గుప్త ప్రధాన కార్యదర్శి, ఆర్యవైశ్య మహాసభ, వికారాబాద్ జిల్లా, సోమా రమేష్ కుమార్ గుప్త అధ్యక్షులు, ఆర్యవైశ్య యువజన సంఘం, వికారాబాద్ జిల్లా, సాహు, మున్సిపల్ కౌన్సిలర్, కుంచం మురళీధర్, ఛైర్మన్ నగరేశ్వర దేవస్థానం, దేవగారి రాములు యం.పి.టి.సి ముద్దాయిపేట్, కటకం వీరేందర్, అధ్యక్షులు, ఆర్యవైశ్య సంఘం, కోట మురళి కృష్ణ, కార్యదర్శి, ఆర్యవైశ్య సంఘం, తాండూరు. ఆలంపల్లి శ్రీనివాస్ , 2024-26 అధ్యక్షులు, ఆర్యవైశ్య సంఘం, తాండూరు. కోడూరు వినోద్ కుమార్ 2024-26 కార్యదర్శి, ఆర్యవైశ్య సంఘం, తాండూరు. కోట్రిక నాగలక్ష్మి అధ్యక్షురాలు, శ్రీ వాసవి మహిళ సంఘం, తాండూరు.మంకాల స్వప్న కార్యదర్శి శ్రీ వాసవి మహిళ సంఘం, తాండూరు.ప్రమాణ స్వీకారం చేయించు వారు :కార్యక్రమ వాఖ్యత: కల్వ రవికుమార్ ఆర్యవైశ్య యువజన సంఘం ఫౌండర్ అధ్యక్షులు పోల నవీన్ కుమార్ నెమలిగ నరహరిపాల్గొన్నారు.